# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దినపత్రిక

సంపుటి :02  సంచిక :112  గుంటూరు  శనివారం  03-01-2026  పేజీలు :4  వెల :2/-

క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
రిపోర్టర్లు కావలెను
తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349

## 15 పుణ్యక్షేత్రాల దర్శన భాగ్యం కల్పించిన కొర్రపాటి కుటుంబం.



పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 2 రిపోర్టర్ సి. రాము :

అనంతపురం జిల్లా పెద్దవడుగూరు గ్రామంలో ఉండే కొర్రపాటి శ్రీనివాసులు ఆచారి భార్య అరుణాదేవి ఆధ్వర్యంలో 15 పుణ్య క్షేత్రాలను బంధుమిత్రులను దాదాపు 50 మందిని గోకర్ణ ధర్మస్థలం వంటి పుణ్య క్షేత్రాలను తమ సొంత ఖర్చులతో దర్శన భాగ్యం కల్పించారు. వీరి కుటుంబం గతంలో కూడా కాశి క్షేత్రానికి తమ బంధుమిత్రుల సొంత ఖర్చులతో తీసుకెళ్లారని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించినందుకు కొర్రపాటి కుటుంబం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం జీవించాలని బంధుమిత్రులు దీవించారు. అనంతరం,వీరుగతంలో కూడా కాశీ క్షేత్రానికి తమబందుమిత్రులను సొంతఖర్చులతొ తీసుకెల్లడం జరిగింది.

## రోడ్డుపై నడవాలంటే భయం



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు

క్రోసూరు మండల కేంద్రంలో రోడ్డుపై నడవాలంటే ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని భయం భయంగా రోడ్డుపై నడవాల్సి వస్తుంది. డిసెంబర్ నెలలో ఒక ఉర్దూడు ఆటో నడుపుతూ ఇద్దరు ఉర్దూల్ని ఆటతో ఢీకొట్టగా ఒక ఉర్దూ చనిపోయాడు మరో అతను హాస్పటల్ చికిత్స పొందుతున్నాడు అయినా సరే క్రోసూరులో ట్రాఫిక్ కంట్రోల్ చేసే వాళ్ళు లేక పోలీసులు ఉంటే ఈ రోజున ఇసుకల్లారి ప్రమాదానికి అచ్చంపేట మండలం వారొకలు గ్రామ కాపుర వస్త్రాలు కోట కుమారి తన భర్త ఇద్దరు కలిసి ఎక్సెల్ బండి నెంబరు ఏపీ 07 సి కె నెంబర్ గల వాహనంపై వస్తు వెనుక నుండి ఇసుక లారీ ఏపీ 39 డబల్ జి 62 79 నెంబర్ గల లారీ ఢీకొట్టడంతో కోట కుమారి అక్కడకక్కడే మృతి చెందింది వెంటనే లారీ డ్రైవర్ లారీ పక్కకు పెట్టి పరారయ్యాడు ఈ విషయం తెలిసిన క్రోసూర్ ఎస్సై రవి బాబు గారు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసు సిబ్బంది వారితో ట్రాఫిక్ ని కంట్రోల్ చేసి మృతి దేహాన్ని ఆటోలో సత్తనపల్లి ప్రభుత్వ ఆస్పటల్ తరలించారు వివరాలు లారీ ఓనరు మర్రి రాజు పార్ట్నర్ బాజీ నాయుడు వీరిద్దరూ లారీ ఓనర్లు వెంటనే పోలీసు వారు ఇసుక లారీని స్టేషన్కు తరలించారు

## మనసున్న మనిషి బుచ్చిలింగం



బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 2

అయన ఒక కృషీవలుడు. స్వశక్తి తో ఎదిగిన వ్యక్తి. తన పయనం లో ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నా అధైర్య పడకుండా లక్ష్యం కోసం కృషి చేసి సాధించిన వ్యక్తి.అతను అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్థులు ఎల్ల బుచ్చిలింగం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం ప్రజలకు సేవ చెయ్యాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమంలు కు చేయూత అందిస్తూ బలభద్రపురం గ్రామస్తులకు బాగా దగ్గర మనిషి అయ్యాడు.ఒక చదువుకొన్న వ్యక్తిగా, ఆలోచనాపరుదిగా, చక్కని కుటుంబ నేపథ్యం ఉన్న వ్యక్తిగా, గ్రామం లో మంచి పేరుంది. అన్ని సామాజిక వర్గాలలో మంచి పట్టు ఉన్న వ్యక్తి. గ్రామ రాజకీయాలలో ఎక్కడా అవినీతి కి తావు లేకుండా తనదైన శైలి లో, సేవా భావంతో ముందుకు వెడుతున్న బుచ్చి లింగం ను అభిమానించే వ్యక్తులు వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవి బీసీ లకు కేటాయిస్తే ఆయనను పోటీచేయ్యమని వత్తిడి చేస్తున్నారంటే దాని అర్థం అయన మీద నమ్మకం.కొత్త సంవత్సరం మొదలు సందర్బంగా ఈ రోజు బలభద్రపురం గ్రామంలో కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. సంవత్సరం లో అనేక పర్యాయాలు నిరుపేద లకు అన్నదానం చేస్తూ ట్రస్ట్ సేవా కార్యక్రమం లకు సహాయ కారిగా ఉంటారని ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా బుచ్చి లింగం వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన అన్నదానం ద్వారా ఆకలి తీరిన వృద్ధులు అన్నదాత సుఖీభవ అని బుచ్చి లింగం వారి కుటుంబంను ఆశీర్వదించారు.భగవంతుడు ప్రజల దీవెనలతో అయన చేతికి గ్రామం వస్తే అయన లానే శుభ్రం పరిశుభ్రత లతో కూడిన అభివృద్ధి చూస్తుంది అనడం లో సందేహం లేదు.

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్

క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :

పెదకూరపాడు మండలం చిన మక్కెనలో కూటమి ప్రభుత్వం రైతులకు కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రాజ ముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను రైతులకు అందేసిన ఎమ్మెల్యే.గత ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారన్న ఎమ్మెల్యే.భూ హక్కు చట్టం పేరుతో గతంలో రైతులను ఇబ్బంది పెట్టారన్న ఎమ్మెల్యే.

2 లో



## చిన్నమ్మక్కిన గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్

క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :

28వ రోజు పెదకూరపాడు మండలం చిన మక్కెనలో " ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు" పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే.

2 లో

## వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాల్గొన్న మేదరమెట్ల సౌమిత్

క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :

పెదకూరపాడు మండలం, చిన్నమక్కెన గ్రామంలో 100 రోజులు 100 గ్రామలు కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

2 లో

## జగన్ పై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్

పట్టణంలోని ఉజిలీ పేట నందు శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రాజముద్ర పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన రీసర్వే లో 21.86 లక్షల పాసు పుస్తకాలను వెబ్ ల్యాండ్ లోని వివరాలతో సహా ముద్రించటం జరిగిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి తన బొమ్మ వేసుకొని రైతులను అపహాస్యం చేశాడని ఎమ్మెల్యే కొండయ్య విమర్శించారు. అసలు రైతుల పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ఏమిటి అని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, ఎమ్మార్వో, ఏఎసీ చైర్మన్ జనార్ధన్, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్

క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా సమస్యలపై మొత్తం 130 అర్జీలు పైగా వచ్చినట్లు చెప్పారు. వచ్చిన అర్జీలను ఆయా సంబంధిత అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగే పని లేకుండా ఎప్పటి సమస్యలు అప్పటి పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్దన్, మున్సిపల్ కౌన్సిలర్ సాంబశివరావు, ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికా నుండి అన్నదానం



అమెరికా నుండి అన్నదానంకు విజయ్ సాయం బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపు రం గ్రామం కొవ్వూరి నాగిరెడ్డి అలియాస్ ఉల్లిపాయల నాగిరెడ్డి స్వర్గీయ చెల్లయ్యమ్మ దంపతుల మనుమడు కొవ్వూరి వీర రాఘవ రెడ్డి సరోజిని దంపతులు కుమారుడు కొవ్వూరి విజయ్ శంకర్ రెడ్డి ఉద్యోగ రీత్యా అమెరికా లో ఉంటూ బలభద్రపురం లో కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఏర్పాటు నుండి ప్రతీ సంవత్సరం తనవంతుగా సహాయం అందిస్తూనే ఉన్నారు.ప్రతీ సంవత్సరం జనవరి ఫస్ట్ తేదిన ఈ సహాయం తన తండ్రి వీర రాఘవ రెడ్డి ద్వారా ట్రస్ట్ కు అందిస్తారు. ఈ రోజు 10రోజుల పాటు అన్నదానంకు తన సహాయం అందించారు. ఈ అన్నదానం వారు సూచించిన రోజులలో జరిపిస్తామని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. తన తండ్రి వీర రాఘవ రెడ్డి ద్వారా విజయ్ అందించిన 25వేల రూపాయలు తమ సంస్థ కు ఎంతో తోడ్పాటును అందిస్తాయని ఇక్కడి వృద్ధుల ఆశీస్సులు వారికి ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్బంగా కృష్ణా రెడ్డి తెలిపారు. ట్రస్ట్ ప్రారంభించి ఆరు సంవత్సరంలు అయ్యాయని అప్పటినుండి వీర రాఘవ రెడ్డి కుటుంబం అందిస్తున్న సహకారం మరువలేనిదని ఈ సందర్బంగా ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు తెలిపారు ఈ సందర్బంగా ట్రస్ట్ కి కొవ్వూరి నాగిరెడ్డి, వీర రాఘవ రెడ్డి, పాస్టర్ జయబాబు, నరాల సతీష్, సింగిడి ప్రసాద్ పాల్గొన్నారు.

## గోవిందు తిరుపతయ్యకు నివాళులర్పించిన... వైసిపి నాయకులు.



క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు

క్రోసూరు శుక్రవారం మండలం గుడిపాడు వైసిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు గోవింద్ మీరయ్య తండ్రి గోవిందు తిరుపతయ్య మరణ వార్త తెలుసుకున్న పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు మీరయ్యతో ఫోన్లో మాట్లాడి ఆ కుటుంబానికి సంతాపం తెలిపి పార్టీ అండగా ఉంటదని తెలియజేసినారు. గోవిందు తిరపతయ్య భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారు పార్టీ మండల అధ్యక్షులు వెలదీ అప్పారావు. క్రోసూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తిరుమల పల్లి కోటయ్య. క్రోసూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గార్లపాటి దాసు. లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ ఎక్కిరాల మురళి. వైసీపీ రాష్ట్ర సెక్రటరీ చిలకా పెద్ద బాబు. క్రోసూరు సొసైటీ అధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డి. అనుముల కోటిరెడ్డి. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అప్పి రెడ్డి. జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ కాజా సాహెబ్. చిలకా దాసు. క్రోసూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నలగొండ వెంకయ్య. వైసిపి నాయకులు దుగ్గి చినబాబు. గుడిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు. గనుపల్లి తామస్. ఆదాం. సురేషు. పటాన్ అమీర్. షేక్ అల్లాబక్షు. జాన్ పిరా. నాయబ్ రసూల్. పఠాన్ అమీర్ మధులకు వారు.

## దుర్గి మండలంలో పలు చర్చిలో నూతన సంవత్సరం ఆరాధన వేడుకలు.



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.

పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు క్రీస్తు లూథరన్ దేవాలయము సంఘ కాపరి కటికల ఏసుదానం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం ఆరాధన వేడుకలు చాలా ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ప్రత్యేక స్తుతి ఆరాధన మరియు వాక్య సందేశం అందించారు.క్రీస్తు పూర్వం,క్రీస్తు శకం గుణంకాల ద్వారానే ఈ నూతన సంవత్సరములు ఏర్పాటు చేశారు.ఏసుక్రీస్తు దైవజనుల కోసం తమ ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప మానతవాది అని ప్రాణం త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశం ఇచ్చారని ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గాన్ని ప్రయాణించాలని ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ దయ కరుణ విలువలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అమర్చుకోవాలని, 2026 సంవత్సరం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని బోధించారు.చర్చి ఫాదర్ కటికల ఏసుదానం,పాస్టరమ్మ మరియమ్మ అమ్మ కేక్ కట్ చేసి,ప్రతి ఒక్కరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి,బైబిల్ వాగ్దానాలను అందరికీ అందజేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నూతన సంవత్సరం కాబట్టి సంఘం ప్రత్యేక పాటలు,పిల్లల కోలాటం,యూత్ స్కిట్స్ క్రైస్తవలతో పాటు హాజరైన సంఘస్తులను ఆకట్టుకున్నాయి.తరువాత చర్చి సంఘస్తులు చేత పేదవారికి చీరలను పంపిణీ చేశారు.తదనంతరం మాజీ డెలిగేట్ మాచర్ల దేవదానం కు,పీసీసీ నెంబర్స్ కు శా లువలతో సత్కరించారు. నూతనంగా చర్చి డెలిగేటు మాచర్ల యేసయ్య,ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి, మరియు పీసీసీ మెంబర్స్ పులిమెల అచ్చయ్యా ( సిద్దు),మాచర్ల లూకయ్యా,కుక్కమూడి యలమంద,మాచర్ల ఆనందరావు,శాలువాలు బొకేలతో స్వాగతం పలుకుతూ సంఘస్తులు, యవనస్తులు,యూత్, మహిళలు,సండే స్కూల్ పిల్లలు అందరూ పాల్గొని వేడుకలు ఘనంగా ముగించారు.





## ఆల్ ఇండియా ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ,మహేష్ బాబు చారిటబుల్ ట్రస్ట్ సేవాసమితి ఆర్థిక సహాయం..

క్రైం కౌంటర్ న్యూస్ పిడుగురాళ్ల :



పట్టణానికి చెందిన సూపర్ స్టార్ కృష్ణ సీనియర్ అభిమాని షేక్ కరీముల్లా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న సంగతి తెలిసి ఘట్టమనేని సేవాసమితి వారి దృష్టికి తీసుకెళ్లగా కుటుంబ ఖర్చుల నిమిత్తం 11,116 రూపాయలు అదేవిధంగా పిడుగురాళ్ళ పట్టణ కృష్ణ మరియు మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు బీమవరపు అయ్యప్ప, మండల అధ్యక్షుడు షేక్ అల్లభక్షు 30 కేజీల బియ్యం బ్యాగ్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా అభిమాని కరీముల్లా మాట్లాడుతూ నా ఆరోగ్య సమస్యలు తెలుసుకొని నన్ను గుర్తించి నా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన ఘట్టమనేని సేవాసమితి వారికి పట్టణ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమవరపు అయ్యప్ప అల్లభక్షు మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ కి ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ఘట్టమనేని సేవాసమితి వారికి గాని లేదా మాదృషికి తీసుకొచ్చిన తోచిన సహాయం చెయ్యడానికి ట్రస్ట్ మరియు మేముకూడ సిద్ధంగా ఉన్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీమవరపు అయ్యప్ప, షేక్ అల్లభక్షు, కోటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ఆర్ ఎఫ్ సంస్థ విజిలెన్స్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ గా బి .పెద్ద దస్తగిరి ఎంపిక


క్రైమ్ కౌంటర్ న్యూస్: కొలిమిగుండ్ల



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఐ హెచ్ఆర్ ఎఫ్ సంస్థ విజిలెన్స్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ గా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన బి దస్తగిరి గారు నియమితులయ్యారని ఐ హెచ్ఆర్ ఎఫ్ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది గౌరవ శ్రీ కొంగర అనిల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం న్యూఢిల్లీలోని ఐ హెచ్ఆర్ ఎఫ్ సంస్థ ప్రధాన కార్యాలయం గాంధీ మార్కెట్ మెయిన్ టో రోడ్ న్యూఢిల్లీ నుండి ఉత్తర్వులు జారీ చేశారు మానవ హక్కుల పరిరక్షణ మరియు భారత రాజ్యాంగం లోని హక్కుల గురించి పౌరులకు అవగాహన కల్పించే ల కృషి చేయాలని తెలిపారు డ్రగ్స్ నిషేధం పై విద్యార్థులకు అవగాహన కల్పించి బాల్యవివాహాలను అరికట్టే విధంగా అవగాహన కల్పించాలని సామాన్య ప్రజలకు చట్టాల గురించి అవగాహన కల్పించాలని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :

పెదకూరపాడు మండలం చిన మక్కెనలో కూటమి ప్రభుత్వం రైతులకు కొత్తగా మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రాజ ముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను రైతులకు అందేసిన ఎమ్మెల్యే.గత ప్రభుత్వంలో రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారన్న ఎమ్మెల్యే.భూ హక్కు చట్టం పేరుతో గతంలో రైతులను ఇబ్బంది పెట్టారన్న ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ ముద్రతో పాస్ పుస్తకాలను అందించడం పై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే.రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్. ధనలక్ష్మి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, ముంతాజ్, గంగినేని లీలావతి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాల్గొన్న మేదరమెట్ల సౌమిత్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :

పెదకూరపాడు మండలం, చిన్నమక్కెన గ్రామంలో 100 రోజులు 100 గ్రామలు కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## షాలోమ్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది, ప్రెసిడెంట్ ఇత్తడి కుమార్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:

నూతన సంవత్సర సందర్భముగా మొదట గుమ్మడి వృద్ధులు ఆశ్రమం లో అన్నదానం చేసాము.తరువాత రైల్వే స్టేషన్ లో అన్నదానం చేసాము.... షాలోమ్ మినిస్ట్రీస్ కొచ్చెర్ల ప్రెసిడెంట్ ఇత్తడి కుమార్. మాట్లాడుతూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రభువు అనేక వేలాదిమందికి రానున్న రోజుల్లో మేలు చేయాలని ఇలాంటి కార్యక్రమాలు దేవుడు అందించాలని తద్వారా దేవునికి మహిమ రావాలని నిరుపేదలైన వారికి కడుపునిండా భోజనం బట్టలు పంపిణీ చేసి అదరించాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో దాతలు దీ. దావీదు, మేరీ కుమారి. సహా సేకరణ అందించారు వారికి కృతజ్ఞతలు తెలిపారు



## చిన్నమ్మక్కిన గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :

28వ రోజు పెదకూరపాడు మండలం చిన మక్కెనలో " ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు" పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే.గ్రామంలో 15 ఎకరాల వరకు 22ఎ లిస్ట్ లో ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి రైతులు.తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించిన ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు పై ప్రజలు సంతృప్తితో ఉన్నారు అన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో కూటమి అమలు చేయనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి వెన్నా సాంబశివరెడ్డి , ఎమ్మార్వో ఎన్. ధనలక్ష్మి , ఎంపీడీవో సాయి లీల, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, మేదరమెట్ల సౌమిత్ చౌదరి , పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలు, ముంతాజ్, రాష్ట్ర సీనియర్ నాయకురాలు గంగినేని లీలావతి, మరియు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :

ఈ నెల 3,4,5 తేదీలలో అంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో, గుంటూరులో జరగబోయే ప్రపంచ తెలుగు మహాసభలలో కవి సమ్మేళనం మరియు గజల్ గీతాల ఆలాపనలో పాల్గొనడానికి పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆంధ్ర సారస్వత పరిషత్ నుండి ఆహ్వానం అందింది. శ్రీనివాసరెడ్డి ఎన్నో సంవత్సరాలుగా రచయితగా, వ్యాసకర్తగా తెలుగు సాహిత్య రంగంలో చెస్తున్న కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జీవి.హనుమంత రావు గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు, భాషాభిమానులు అభినందించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:



వినుకొండ మండలం చాట్రగడ్డ పాడు గ్రామములోని బొగ్గులు బట్టీల దగ్గర ఎరికల యానాదులకు బీద వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీ మరియు వైటీవీ తరపున స్పాన్సర్ చేసిన మాజీ సర్పంచ్ కుంపటి రత్తయ్య చిన్న కుమారుడైనటువంటి కుంపటి వినోద్ దయామని దుప్పట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచారు, ఈ కార్యక్రమానికి రాజశేఖర్, కిరణ్ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ ప్రార్థనలో పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు సంఘ కాపరైనటువంటి వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీస్ వైటీవీ అధినేత కే సువర్ణ బాబు కుంపటి రత్తయ్య మాజీ సర్పంచి రాజశేఖర్ కిరణం వినోద్ కుటుంబాల గురించి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారి కుటుంబాన్ని దేవుడు ఆశీర్వదించు ఈ ఆశీర్వాద ఫలము కుంపటి విజయమ్మ ప్రార్థన పలమేనని కుటుంబం ఆసిరోదించబడిందని సంఘ కాపు అయినటువంటి సువర్ణ బాబు తెలియపరిచారు అనేకమంది పేదలకు సహాయం చేస్తున్న వారి కుటుంబాన్ని దేవుడు గొప్పగా ఆశీర్వదిస్తాడని తెలియపరుస్తూ వారు చేస్తున్న పనిలో దేవుడు ఆశీర్వదించాలని ప్రార్థన ద్వారా తెలియపరిచారు దేవునికి మహిమ కలుగును గాక ఆమెన్

# డిస్టిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:

ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్& పల్నాడు డిస్టిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో. కృపామయ సువార్త మినిస్ట్రీస్ సంఘము తరపున. అల్లూరి సీతారామరాజు .యస్. టీ. కాలనీ( కొనంకి ) దైవజనులు బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఎ. పి. అధ్యక్షతలో జరిగిన. 2025.నూతన సంవత్సరపు ఆరాధన. దైవజనులు దేవుని వాక్యాన్ని అందించి. ఈ కార్యక్రమంలో సంఘములో అందరికీ నూతన వస్త్రాలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. అండ్.పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. అండ్. కృపామయ సువార్త మినిస్ట్రీస్. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట మాట్లాడుతూ. ఈ నూతన సంవత్సరములో.ఎంతోమందికి. కొన్ని ప్రాంతాల్లో. సేవకులకు. సంఘములో పేదవారికి. వేదవ రాళ్లకు. అక్కడక్కడ. అనేకులకు సహాయం అందించడానికి.ఫెలోషిప్ తరపున మినిస్ట్రీస్ తరపున ఈ అవకాశము ప్రభు ఇచ్చినందుకు. సంతోషంగా ఉందని తెలియజేసి. ఈ సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న దైవ సేవకులందరకు. సేవకురాళ్ల కు. మరియు సంఘాలకు క్రైస్తవ నాయకులకు పెద్దలకు. ప్రభుత్వాలకు. పాలకులకు. నాయకులకు.అధికారులకు. మీడియా మిత్రులకు. ప్రజలందరకు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజెసీ. అందరూ దేవుని ఆశీర్వాదాలతో కుటుంబాలు వర్ధిల్లాలని కోరుకున్నారు. మరియు. నాకు సహకరిస్తున్న. ఎ.పి.యు. పి. యఫ్. కమిటీకి. పి. డి. పి. యఫ్.కమిటీకి. మరియు కృపామయ సువార్త మినిస్ట్రీస్ సంఘం సహదాసులు.యల్. పాపారావు. ఆర్. భాను కిరణ్ నాయక్. సంఘం పెద్దలు. కొల్లి వెంకటేశ్వర్లు. దొంతుల.కృష్ణ. పొందుగుల లక్ష్మారెడ్డి. షేక్ ఖాసిం. గాలి వెంకటేశ్వర్లు. మరియు సంఘ పరిచారకులు. అభి శక్తు రాళ్లు.( క్రొత్త గణేశుని పాడు.) దొంతుల వెంకట్రావమ్మ. అల్లూరి సీతారామరాజు. యస్. టీ. కాలనీ (కోనంకి) బొజ్జా మరియమ్మ. (రుక్మిణీపురం ) నక్క పార్వతమ్మ. (సింగరాయపాలెం తండా) కస్తూరిబాయ్. పిడుగురాళ్ల. (డ్రైవర్స్ కాలనీ) బందల ఎర్రమ్మ. మరియు సంఘ యూత్. సండే స్కూల్ చిల్డ్రన్. కు. దైవజనులు. బిషప్:డా! జయప్రకాష్ గంజికుంట. దైవజనురాలు. విజయ సుశీల. అందరికీ కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి. న్యూ ఇయర్. కేక్ కట్ చేసి.అందరికీ ప్రత్యేక అభినందనలు. మరియు హృదయపూర్వకమైన వందనములు. తెలియపరచారు. దైవజనులు కుటుంబం తరపున దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



గొల్లపూడి, జనవరి 02(క్రైం కౌంటర్ న్యూస్)

విజయవాడల గొల్లపూడిలోని జిఐజి పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు నంబూరి రమ్య తెలిపారు. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ జనవరి ఐదవ తేదీ నుండి 8వ తేదీ వరకు చెన్నైలో జరగబోయే జాతీయస్థాయి జంప్ రోప్ పోటీలలో నిత్యశ్రీ, దియా సాన్వి, శ్రీమయి, సీజల్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాఠశాలలో శుక్రవారం ఉదయం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి ఎస్ ఎస్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు హానోక్, దివ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖోఖో క్రీడాకారిణి వెన్నెలకు ఘన సన్మానం



వాత్సవాయి, జనవరి 02(క్రైం కౌంటర్ న్యూస్)

డిసెంబర్ 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు గుడివాడలో నిర్వహించిన 58వ పురుషుల, స్త్రీల సీనియర్ ఖోఖో పోటీలలో కృష్ణాజిల్లా మహిళల జట్టు ద్వితీయ స్థానం సాధించిన సంగతి తెలిసిందే. జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడానికి ప్రముఖ పాత్ర పోషించిన వత్సవాయి మండలం పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వడ్డేపూడి వెన్నెలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొక్కిరిగడ్డ జ్యోతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నాగమణి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా వెన్నెలకు ఉత్తమ శిక్షణను అందించి విజేత గా తీర్చి దిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ధనాల రాజ్ కుమార్ ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యా కమిటీ వైస్ చైర్మన్ డి రాజా, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో ప్రమాదంలో గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత..



క్రైశీకౌంటర్ ప్రతినిధి ఉలవపాడు ,

మండలం లోని కరేడు పంచాయతీ అలాగాయపాలెంలో ని ఎస్సీ కాలనీ వాసులు ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడిన బాధితులను వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి దేవుని దయతో మీరందరూ త్వరగా కోలుకోని ఆరోగ్యంగా ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మనాయుడు స్కూల్ విద్యార్థినికి 50వేల రూపాయలు బహుకరించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి



క్రైం కౌంటర్ కారంపూడి

స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 2025 మార్చి పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్ గా నిలిచిన కోనేటి కావ్య శ్రీ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించింది. నిరుపేద కుటుంబం నుంచి ఎంతో కష్టపడి 590 మార్కులు సాధించి మన పాఠశాలకు, మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన కోనేటి కావ్యశ్రీ కి మన మాచర్ల శాసనసభ్యులు గౌరవనీయులు జూలకంటి. బ్రహ్మనంద రెడ్డి తన ప్రతిభను గుర్తించి ఈరోజు మాచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 50 వేల రూపాయలు కావ్య శ్రీ వారి అమ్మగారికి అందించినట్లు స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకున్న వారికి ప్రభుత్వపరంగా గాను, మన శాసనసభ్యులు వారి నుండి బహుమతి పొందడం గొప్ప గౌరవం. కావ్య శ్రీ కి 50 వేల రూపాయలు ఇవ్వడం పట్ల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలునాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# అద్దంకిలో మంత్రి గొట్టిపాటి పై వెల్లువెత్తుతున్న ప్రజా ఆదరణ!




అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్

అద్దంకిలో పార్టీ ఏదైనా, అన్ని వర్గాల ప్రజా ఆదరణ కలిగిన వ్యక్తి గా ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ చెరగని ముద్ర సంపాదించారు. అన్ని పార్టీల ప్రజలు అమితంగా అభిమానించే వ్యక్తులలో మంత్రి రవికుమార్ తన మార్క్ ను చాటుకున్నారు. ప్రజల అభిమానం, రాజకీయాలలో అంత'కరణ శుద్ధి ఒక ఎత్తు అయితే ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తిగా రవికుమార్ పై ప్రజలు తమ అభిమానాన్ని పెంచుకున్నారు. వైసిపి హయంలో అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లాలో కలిపారు. దీంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ విషయంపై ప్రజాసంఘాలు కూడా ఆందోళన బాట చేపట్టాయి. అద్దంకిని రెవెన్యూ డివిజన్ కూడా చేయాలని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ఈ తరుణంలో ఎన్నికల ముందు లక్షలాదిమంది జనం సాక్షిగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు అధికారంలోకి వచ్చాక అద్దంకిని ప్రకాశంలోకి కలుపుతామని మాట ఇచ్చారు. ఆ హామీ ఎన్నికల్లో ప్రజలకు ఊరట నిచ్చింది. ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి రవికుమార్ అద్దంకిని ప్రకాశంలోకి చేర్చడంపై క్రియాశీల పాత్ర పోషించారు. జనవరి ఒకటో తేదీ నుంచి అధికారికంగా అద్దంకి ప్రకాశం జిల్లాలోకి వెళ్ళింది. దీంతో పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల నుంచి హర్షధ్వానాలు వ్యక్తం అయ్యాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే దర్శి, అద్దంకి నియోజకవర్గాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ డివిజన్ ను అద్దంకి తీసుకురావటం చారిత్రాత్మక విజయం గా గొట్టిపాటి రవికుమార్ కు దక్కింది. వరుసగా ఎన్నికల ముందు హామీలు నెరవేర్చడంతో మంత్రి రవికుమార్ పై ప్రజల నుంచి గతం కంటే మరింత ఆదరణ ఎక్కువైంది. మాట ఇచ్చాడు అంటే మాట తప్పుడు అనేది గొట్టిపాటి రవికుమార్ కి దక్కుతుందని రాజకీయ విశ్లేషకులతోపాటు సామాన్య ప్రజల్లో కూడా వ్యక్తమవుతున్న మాట.. ఇకపోతే పట్టణంలో మినీ బైపాస్, గ్రామాలలో అభివృద్ధి వంటివి జరగటంతో ప్రజలకు గొట్టిపాటి రవికుమార్ మరింత దగ్గరయ్యారు. మొత్తం మీద ప్రతిపక్ష పార్టీ నుంచి అద్దంకి ఎంతమంది వచ్చినా వార్ వన్ సైడ్ అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# మంత్రి రవికుమార్ కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన సాయి తేజ



పంగులూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్

తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో పర్యటించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాయి తేజ కలిశారు. మంత్రికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో గుంటూరులో స్వస్థ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా డాక్టర్ సాయి తేజ మంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలందరి కోసం మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు సాయి తేజ మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ సాయితేజను అభినందించారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేత



కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్

గ్రామంలో శుక్రవారం రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జీవి సుబ్బారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాసు పుస్తకాలను రీ సర్వేలో వెబ్ ల్యాండ్ లోని వివరాలతో సహా ముద్రించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచ్ విజయ్ కుమార్, జడ్పిటిసి వెంకటరమణ, వీఆర్వో, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



వలేటివారిపాలెం జనవరి 2 ప్రభాతవార్త, పరిసరాల పరి శుభ్రతను పాటిస్తే వ్యాధులనునివారిస్తే డిఎల్ పి ఓ కృష్ణమోహన్ , ఎంపీడీవో వై. శంకర రావు అన్నారు. మండలంలోని శాఖవరములో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ శుక్రవారంజరిగిశీది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం లోనికి వెళ్ళే మార్గములో రోడ్ కి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించారు. డోర్ టు డోర్ వాట్సప్ గవర్నర్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిడిఓ, డిప్యూటీ ఎంపిడివోలు పంచాయతీ, జి ఎస్ బ్ల్యూఎస్ పంచాయతీ కార్యదర్శి జి.వేణు గోపాల్ గ్రామనాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, వెంకటరావు గ్రామస్తులుపాల్గొన్నారు.

# నిబంధనలను పాటించక పోతే కఠిన చర్యలు.. సి ఐ అన్వర్ భాషా



క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి

కందుకూరు,ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రోడ్ సేఫ్టీ లో భాగంగా కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓగగూరు గ్రామం వద్ద ఎన్ హెచ్ 167బి వాహనాలను షేక్ అన్వర్ భాషా శుక్రవారంతనిఖీ చేశారు. ఈ తనిఖీలో ద్విచక్ర వాహనదారులపై (హెల్మెట్ లేని) వారిపై 12420 రూపాయలు జరిమానాలను విదించారు. వారందరికీ హెల్మెట్లు ఉపయోగించడం, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అందుబాటులో ఉంచుకోవాలని కౌన్సిలింగ్ చేశారు.ఈ కౌన్సిలింగ్ లో రూరల్ ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి కంచర్లమల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,అంగన్వాడీ టీచర్ల సేవలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ మరో కీలక నిర్ణయం తీసుకుంది. కావలి నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు శుక్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజ,అంగన్వాడి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, పాత ఫోన్లలో నెట్వర్క్ సమస్యలు, సాంకేతిక ఇబ్బందుల కారణంగా అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పూర్తిగా అధిగమించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 5జీ స్మార్ట్ ఫోన్లు అంగన్వాడీ సేవలను మరింత వేగవంతం చేస్తాయని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో అమలవుతోందని తెలిపారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం, అంగన్వాడీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.అంగన్వాడీ టీచర్ల గురించి ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన, "గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్య విషయంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర అనిర్వచనీయమైనది. ప్రభుత్వ పథకాలకు వారే పునాది. ఎండా వానా తేడా లేకుండా సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్ల కృషి అమూల్యమైనది" అని కొనియాడారు.5జీ స్మార్ట్ ఫోన్ల ద్వారా హాజరు నమోదు, డేటా అప్డేట్, ప్రభుత్వ ఆదేశాల తక్షణ అమలు, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడం సులభమవుతుందని పేర్కొన్నారు. ఇది అంగన్వాడీ టీచర్ల పనిభారాన్ని తగ్గించి, సేవల నాణ్యతను పెంచుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి, ఆయనకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం అంగన్వాడీ వ్యవస్థలో నూతన ఉత్సాహాన్ని నింపిందని, తమ సేవలకు మరింత బలం చేకూరిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మజ,అంగన్వాడి అధికారులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 660 మంది రైతులకు పాసు పుస్తకాల పంపిణీ.. ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,

అధికారులకు ఆదేజగన్ రీ సర్వే తప్పులను సరగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుభవం లేని నిర్ణయాలు తీసుకున్నందువల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ తప్పులన్నీ ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ముద్రించిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం మండలం లోని చాగొల్లులో శుక్రవారం జరిగింది. స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఆయనపాల్గొని 660 మంది రైతుల చేతికి పాసు పుస్తకాలను అంద జేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న పాసుపుస్తకాలలో ఇంకా అనేక తప్పులు కనిపిస్తున్నాయని, రెవిన్యూ అధికారులు ప్రతిరోజు కొంతమంది రైతులను పిలిపించుకుని వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఆఫీసుకు వచ్చాం, సాయంత్రానికి వెళ్ళాం అన్నట్టు సిబ్బంది వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పుడున్న సమస్యలన్నీ జగన్ హయాంలో చేసిన రీసర్వే వల్లే వచ్చాయని విమర్శించారు. అనుభవం లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఇలాంటి పొరపాట్లే జరుగుతాయని, చివరకు ప్రజల ఆస్తులకు సంబంధించిన పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి వికృతచేష్టలతో తన ఫోటో వేసుకున్నాడని అన్నారు.రైతుల సమస్యలపై ప్రధానంగా స్థానిక వీఆర్వోలు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.గ్రామస్థాయిలోనే సమస్యను పరిష్కరించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు అందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గుట్టలుగా పేరుకుపోయిన రెవెన్యూ అర్జీలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులను కోరారు. రైతులు, వారి కుటుంబాల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. 2014లో పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన సంగతిని గుర్తు చేశారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబానికి 20వేల చొప్పున సాయం అందిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో చెరువులు, పంట కాలువల రిపేర్లకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలోదృష్టికి తీసుకురాగా, అవన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో బి సురేష్ డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్ పద్మావతి, మండల అగ్రికల్చర్ అధికారి విజయకుమార్ మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, తమ్మినేని శ్రీనివాసులు, వర్ధినేని శ్రీనివాసులు, రావిపాటి మహేష్, వల్లూరి వెంకట రమణయ్య, కడియాల సుబ్బారావు, కారసాల శ్రీనివాసులు,తమ్మినేని నరసింహ నాయుడు,కంచర్ల వెంకటేశ్వర్లు, మండాడి రాములు గుంజి వెంకయ్య, గంజి సుబ్బారావు పోలుబోయిన శ్రీనివాసులు, అమ్మనబ్రోలు రమేష్, మాధవ ఓగుబోయిన యానాది వెంకటరామరాజు, ఎందేటి శ్రీను, వాయల శ్రీనివాసులు, వెంకట చలపతి, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నేబోయినపల్లిలో గ్రామసభ



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం,

మండలంలోని అన్నేబోయిన పల్లి గ్రామంలో గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాజ ముద్ర తో రైతులకు రీ సర్వే చేయబడిన గ్రామాలకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను గ్రామ సభలో పంపిణీ చేశారు. గతంలో రైతుల దగ్గర ఉన్న పాస్ పుస్తకాలను తీసుకొని కొత్త పాస్ పుస్తకాలను వారికి అందజేశారు. రైతులకు ఈ కేవైసీ చేయించి పాస్ పుస్తకాలు ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ యం.హనుమాయమ్మ, అగ్రికల్చర్ ఆఫీసర్ దుర్గ, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, ఆర్ ఐ ఎం. రమణయ్య, వీఆర్వోలు తెలుగుదేశం పార్టీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, సోంపల్లి మనోహర్, ఎందోటి కోటేశ్వరరావు పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



క్రైశీ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం,

మండల కేంద్రం మైనలింగసముద్రం గ్రామపంచాయతీ లో మెయిన్ రోడ్డు మీద షాపులు , ఇళ్ళ నుంచి వచ్చే మురుగు నీరు వదులుతున్న వారికి నోటీసులను అందజేస్తున్నామని మనీ డిప్యూటీ మండల అధికారి కట్టా శ్రీనివాసులు తెలిపారు. మురుగునీరు రోడ్లు మీదకు వదులుతున్నందున ప్రజలకు దుర్గంధము , శానిటేషన్ ప్రాబ్లం వస్తున్నందున వారికి నోటీసులు ఇచ్చి రేపటి నుంచి మురుగునీరు రోడ్లు మీదకు రాకుండా చూడాలని చెప్పారు. మురుగునీరు రోడ్డుమీద వదిలితే చర్యలును ఆయన చెప్పారు.

# అనుమానితులపై ప్రత్యేక దృష్టి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ...
మార్కాపురం జిల్లా....
వాహనాలు తనిఖీ చేస్తున్న పొదిలి సి.ఐ
డ్రైవింగ్ లైసన్స్, ఆర్.సి పరిశీలన
అనుమానితులపై ప్రత్యేక దృష్టి
త్రిబుల్ రైడింగ్,పత్రాలు సరిగా లేకపోతే ఫైన్...



పొదిలి పట్టణంలో సి.ఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దబస్టాండ్ సెంటర్లలో ముమ్మరంగా వాహనాలుతనిఖిలు చేస్తున్నారు.ప్రధానంగా డ్రైవింగ్ లైసన్స్, ఆర్.సి వంటి వాటిని పరిశీలిస్తున్నారు.సరైన పత్రాలు లేనివారికి ఫైన్ విధిస్తున్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.వాహన వినియెగదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉండాలని హెల్మెట్ ధరించడం వల్ల 70 శాతం ప్రాణాపాయ పరిస్థితి నుంచి తప్పించుకో వచ్చని తెలిపారు.అనుమానితుల వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలు తు.చ తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు....

# గుర్తుతెలియని వ్యక్తులు చేతిలో హత్యకు గురైన వృద్ధుడు



క్రైమ్ కౌంటర్ న్యూస్....
మార్కాపురం జిల్లా...

బేస్తవారిపేట మండలం బీసీ కాలనీలో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న జయంపు కృష్ణయ్య (55) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు నరికి చంపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది....

# రైతులు అందరికీ



క్రైమ్ కౌంటర్ న్యూస్....
మార్కాపురం జిల్లా...

మార్కాపురం మండలంలోని జమ్మనపల్లి, పెద్ద నాగులవరం, రాయవరం, మాల్యవంతునిపాడు గ్రామాలలో భూమి పూజ చేసి రీసర్వే ను తహసీల్దార్ కె.చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సంబంధిత రైతులు అందరికీ ముందుగానే నోటీసులు ఇచ్చి అందరీ సమక్షంలో భూములు కొలతలు వేయడం జరుగుతుందని, కావున ఆయా రైతులు సదరు భూములుకు సంబంధించిన పత్రములుతో హాజరు కావలసినదిగా తెలియజేసారు....

# ‘పెద్ది‘ సెకండ్ సింగిల్ అప్‌డేట్...




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి విడుదలైన తొలి పాట “చికిరి చికిరి” యూట్యూబ్‌లో 100 మిలియన్ వ్యూస్ దాటి సంచలనం సృష్టించింది. ఐదు భాషల్లో విడుదలైన ఈ సాంగ్ మొత్తం 150 మిలియన్‌కు పైగా వ్యూస్ సాధించింది. ఈ విజయంతో ఇప్పుడు రెండో సింగిల్‌పై భారీ బజ్ నెలకొంది. తాజా టాక్ ప్రకారం, ఈ పాట పక్కా మాస్ స్టైల్‌తో పాటు ఎమోషనల్ షేడ్స్ కలిగి ఉండనుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌కి దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా ఎంట్రీ ఇచ్చి పాన్ ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకున్నాడు చరణ్. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఆయన చేస్తున్న ప్రతి ప్రాజెక్ట్‌పై అభిమానులతో పాటు సినీ వర్గాల్లోనూ భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. అలాంటి అంచనాల మధ్య రూపొందుతున్న భారీ చిత్రం ‘ పెద్ది ’. ‘ఉప్పెన’ వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమా కథ, స్కేల్, టెక్నికల్ వాల్యూస్ పరంగా నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని మొదటి నుంచే టాక్ నడుస్తోంది.

# అలాంటి వాడే నాకు భర్తగా రావాలి...



కన్నడ నుంచి టాలీవుడ్‌కు వచ్చిన నటి ఆషికా రంగనాథ్ ప్రస్తుతం వరుస అవకాశాలతో బిజీగా ఉంది. అమిగోస్, నా సామి రంగ సినిమాల తర్వాత ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విషయంపై మాట్లాడిన ఆషికా, తనను గౌరవించే వ్యక్తి, కెరీర్‌ను అర్థం చేసుకుని సపోర్ట్ చేసే భాగస్వామి కావాలని చెప్పింది. లుక్స్ కంటే మెంటాలిటీ, నిజాయితీ, బాధ్యత ముఖ్యమని స్పష్టం చేసింది. ప్రస్తుతం పెళ్లిపై తొందరేమీ లేదని, పూర్తిగా కెరీర్‌పైనే దృష్టి పెట్టానని తెలిపింది. కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి దక్షిణాది సినిమాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్న నటి ఆషికా రంగనాథ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కన్నడ చిత్రం క్రేజీ బాయ్‌తో హీరోయిన్‌గా పరిచయమైన ఆషికా, తొలి సినిమాతోనే యూత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటిస్తూ కన్నడలో క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథకు అవసరమైన పాత్రల్లోనూ మెప్పించగల నటిగా ఆమెకు అక్కడ మంచి మార్కెట్ ఏర్పడింది. ఈ విజయం ఆమెకు ఇతర భాషల్లోనూ అవకాశాలు తెచ్చిపెట్టింది. తెలుగులో ఆషికా రంగనాథ్ ఎంట్రీ కళ్యాణ్ రామ్ హీరోగా వచ్చిన ‘అమిగోస్’ సినిమాతో జరిగింది. ఆ సినిమా పెద్ద హిట్ కాకపోయినా, ఆషికా నటనకు మాత్రం మంచి స్పందన వచ్చింది. ఆ తర్వాత నాగార్జున హీరోగా నటించిన నా సామి రంగలో కీలక పాత్రలో కనిపించి, సంక్రాంతి సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాతోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. సంప్రదాయ లుక్‌లోనూ, గ్లామర్ పాత్రల్లోనూ సహజంగా కనిపించే ఆషికా, తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. దీంతో టాలీవుడ్‌లో వరుస అవకాశాలు రావడం మొదలైంది.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆషికా తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఆమె చెప్పిన మాటలు అభిమానులను ఆకట్టుకున్నాయి. “నన్ను గౌరవించే వ్యక్తి కావాలి. నా కెరీర్‌ను అర్థం చేసుకుని, నటనపై ఉన్న నా ప్యాషన్‌ను ప్రోత్సహించే మనసుండాలి” అని ఆషికా చెప్పింది. లైఫ్ పార్ట్‌నర్ విషయంలో లుక్స్ కంటే వ్యక్తిత్వం, మెంటాలిటీ, నిజాయితీ, బాధ్యత చాలా ముఖ్యమని స్పష్టం చేసింది. కుటుంబ విలువలను గౌరవించే వ్యక్తి కావాలన్న ఆమె అభిప్రాయం చాలామందికి నచ్చింది. అంతేకాదు తన జీవిత భాగస్వామి కేరింగ్‌గా, లవింగ్‌గా ఉండాలని, చిన్న చిన్న విషయాల్లో కూడా శ్రద్ధ చూపించే మనసుండాలని చెప్పింది. పరిశుభ్రత విషయంలో రాజీ పడనని, క్లీన్ హ్యాబిట్స్ ఉండటం వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని అభిప్రాయపడింది. సరదాగా మాట్లాడుతూ,



తాను చూసిన వారిలో కళ్యాణ్ రామ్ “హస్బెండ్ మెటీరియల్” అని చెప్పడం కూడా వైరల్ అయింది. అయితే ఇప్పట్లో పెళ్లిపై ఎలాంటి తొందర లేదని, పూర్తిగా కెరీర్‌పైనే దృష్టి పెట్టానని ఆషికా క్లారిటీ ఇచ్చింది.ప్రస్తుతం తెలుగులో ఆషికా రంగనాథ్ బిజీ హీరోయిన్‌గా మారుతోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా, మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరలో ఆమె కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే మాస్ మహారాజా రవితేజ హీరోగా రూపొందుతున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో కూడా ఆషికా హీరోయిన్‌గా నటిస్తోంది. నాగార్జున, చిరంజీవి, రవితేజ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన వరుసగా అవకాశాలు రావడం ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలుగా సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com